680) భూపాళం

ప॥ వేకువ దిరుపళచ్చి విష్ణునికి జేయరో । ఆకటికొదగినట్టిఆరగింపులు ॥

అచ॥ అతిబ్రహ్మాండాలు గుక్షి నటు ధరించినయట్టి । అతనికి జేయరో ఆరగింపులు ।
ప్రతిలేని క్షీరాబ్ధి బవళించి లేచినట్టి । చతురునికి జేయరో చవి నారగింపులు ॥

చ॥ యేడుదినములుదాకా నెత్తెను గోవర్ధనము । ఆడివచ్చేబాలునికి నారగింపులు ।
మేడెపుగోపికలతో మిక్కిలి బెనగినట్టి । వేడుకకానికి దేరో విందు లారగింపులు ।

చ॥ పట్టపుదేవుళ్ళు దాను బంతి సాగి వున్నవాడు । అట్టె సేయరో పులుగ మారగింపులు ।
నెట్టన శ్రీవేంకటాద్రినిలయు డారగించీని । మట్టులేక వడ్డించరో మంచియారగింపులు ॥